క్లుప్తంగా

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలో విద్యారంగాన్ని, యూనివర్సిటీలను విస్మరించిన ప్రభుత్వాలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపు నిచ్చారు. తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మినీ సెమినార్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని, ప్రభుత్వ యూనివర్సిటీలను పీజీ కేంద్రాలుగా చేసిన చరిత్ర సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని విమర్శించారు. ఉద్యోగాలను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. నాయకులు దేవిక, శివసాయి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



ఖలీల్‌వాడి: జిల్లా వ్యాప్తంగా వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థులకు, యువతకు కెరియర్ గైడెన్స్‌పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామానికి చెందిన ఉట్నూర్ నరేష్‌కు జేసీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ పురస్కారం అందజేశారు. జూనియర్ ఛాంబర్స్ ఇంటర్నేషనల్ ఇండియా, నిజామాబాద్ స్ఫూర్తి క్లబ్ ప్రతినిధులను జోన్ ప్రెసిడెంట్ విధిగుప్త సోమవారం హైదరాబాద్‌లో ఉత్తమ అవార్డుతో సత్కరించారు. ఈసందర్భంగా జేసీఐ నిజామాబాద్ స్ఫూర్తి ప్రెసిడెంట్ లాభిశెట్టి మహేష్, సెక్రెటరీ వజ్జ మహేందర్, ట్రెజరర్ విఠలేశ్వర్, డైరెక్టర్ ఉట్నూర్ నరేష్, జలిగామ శ్రీకాంత్‌లను జేసీఐ జోన్ ప్రతినిధులు అభినందించారు.

4న న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లోని జలవిహార్‌లో వచ్చే నెల 4న రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ దాదన్నగారి మధుసుధన్‌రావు, రాష్ట్ర నాయకులు రాజలింగం, ఈగ గంగారెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్, ఎస్ఎల్ శాస్త్రి, కర్తన్ గణేష్ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం వారు నగరంలోని జిల్లాకోర్టు ఎదుట సమ్మేళనం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ హాజరు అవుతారని తెలిపారు. న్యాయవాదులు రాజశేఖర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, సుదర్శన్ రావు, సదాశివ, మానిక్ రాజు, దాసరి పుష్యమిత్ర, గాలిపల్లి వెంకటేష్, గోపాల్ రెడ్డి, మహ్మద్ ఆయూబ్, వినయ్ కుమార్, సాయిలు, వరలక్ష్మి, ఇందుమతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో మైనారిటీల చేరిక



ఖలీల్‌వాడి: నగరంలోని ధర్మపురి హిల్స్‌కు చెందిన మైనారిటీలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ సీనియర్ నాయకులు, నగర తొలి మేయర్ ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మైనారిటీలు మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం మోహన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 చెల్లిస్తున్నారని తెలిపారు. తేమశాతం, తాలు లేకుండా కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలన్నారు. మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

బీసీలు, పేదల అండతో ఎమ్మెల్యేగా గెలిచా

- నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- డిచ్‌పల్లి మండల కేంద్రంలో గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనం



మల్కాపూర్ తండాలో బాజిరెడ్డి గోవర్ధన్‌ను సన్మానిస్తున్న గిరిపుత్రులు



గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): బీసీలు, పేదల అండతోనే మూడు నియోజకవర్గాల్లో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, నిజామాబాద్ జిల్లాలో ఏకైక బీసీ ఎమ్మెల్యేగా తానొక్కడినే ఉన్నానని నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జీ కన్వెన్షన్‌లో సోమవారం నిర్వహించిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 45 ఏళ్లుగా తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని, తనను రాజకీయంగా అణగదొక్కాలని పలువురు ఎన్నో ఇబ్బందులకు గురిచేసినా తట్టుకుని నిలబడ్డానని పేర్కొన్నారు. బీసీలు, పేదలు మరోసారి ఓట్లు వేసి తనను గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో మత్స్యకారులు తీవ్ర వివక్షకు గురయ్యారని, వారిని పూర్తి నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణలో ఉచితంగా చేపపిల్లల పంపిణీ వల్ల మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించారని తెలిపారు. అంతకుముందు మత్స్యకారులు ఎమ్మెల్యే బాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌కు చేపను బహుకరించి, సత్కరించారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, చింత శ్రీనివాస్‌రెడ్డి, నరాల సుధాకర్, నారాయణ, బాల గంగాధర్, సుదాకర్, ఆనంద్, బుచ్చిలింగం, ఆల్లోల్ల నారాయణ, రమేష్, ప్రవీణ్, హన్మంతు, నరేందర్, లింగం, రాములు పాల్గొన్నారు.

గిరిపుత్రుల అభివృద్ధికి కృషి

నిజామాబాద్‌రూరల్: గిరిపుత్రుల అభివృద్ధికి బీఆర్‌ఎస్ పార్టీ కట్టుబడి ఉందని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని మల్కాపూర్ తండాలోని జగదాంబ సేవలాల్ ఆలయాల్లో రామారావు మహారాజ్ వర్ధంతి సందర్భంగా సోమవారం బోగ్‌బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15న సంత్‌సేవలాల్ జయంతిని అధికారికంగా జరిపే ప్రభుత్వం కేవలం బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. మరోసారి తనను బంజారా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎంపీపీ అనూషప్రేమ్‌దాస్, జెడ్పీటీసీ బొలెంక సుమలత గోపాల్‌రెడ్డి, సర్పంచ్ హరిచంద్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్‌ఎస్ నాయకులు సంతోష్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

‘ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి ఖాయం’

సుభాష్‌నగర్: తొమ్మిదిన్నరేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అవినీతి తారాస్థాయికి చేరిందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటమి ఖాయమని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని 7వ డివిజన్‌లో సోమవారం ఆయన కార్పొరేటర్ సుక్క మధుతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. అర్బన్‌లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, మోదీ నాయకత్వంలో బీజేపీని ఆదరిస్తారని తెలిపారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందన్నారు. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలందరూ బీజేపీకి ఓటేసి తనను గెలిపించాలని కోరారు. నాయకులు లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, గోపిడి ప్రవంతిరెడ్డి, పంచరెడ్డి లింగం, బంటు రాము, నాగోళ్ల లక్ష్మీనారాయణ, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, చందుపట్ల వనిత శ్రీనివాస్, పుట్ట వీరేందర్, ఆనంద్, నరేష్, గిరిబాబు, నాయకులు పాల్గొన్నారు.



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

ఎన్నికల విధులపై శిక్షణ ప్రారంభం

బోధన్: నియోజకవర్గ పరిధిలోని వివిధ శాఖల ఉద్యోగులకు సోమవారం పట్టణంలోని ఇందూర్ బీఈడీ కళాశాలలో ఎన్నికల నిర్వహణపై శిక్షణ తరగతులు ప్రారంభించారు. రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది. ఇక్కడ శిక్షణ పొందిన ఉద్యోగులు పీవోలు, ఏపీవోలుగా ఇతర నియోజక వర్గంలోని ఎక్కడైనా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈసందర్భంగా ఎడపల్లి ఎంపీడీవో, జిల్లాస్థాయి ఎన్నికల శిక్షణ మాస్టర్ ట్రెయినర్ గోపాల కృష్ణతో మరో 12 మంది మాస్టర్ ట్రెయినర్స్ పీవోలు, ఏపీవోలకు సంబంధించిన బాధ్యతలను ఉద్యోగులకు వివరించారు. గోపాల్ కృష్ణ మాట్లాడుతూ.. ఈవీఎంల డిస్ట్రిబ్యూటర్ కేంద్రం నుంచి ఈవీఎంలు, ఇతర సామాగ్రి స్వీకరణ, పోలింగ్ నిర్వహణ అనంతరం తిరిగి అప్పగించే వరకు నిర్వర్తించే బాధ్యతలను శిక్షణ ఇచ్చామని తెలిపారు. తొలి రోజు 300 మందికి శిక్షణ ఇవ్వగా, రెండో విడతలో బోధన్ నియోజకవర్గంలో విధులు నిర్వర్తించే పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఉంటుందని వెల్లడించారు.



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఉద్యోగులు

కాంగ్రెస్ హయాంలోనే గిరిజనులకు మేలు



ధర్పల్లిలో రామారావు మహారాజ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న భూపతిరెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో భూపతిరెడ్డి

ధర్పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజనులకు ఎంతో మేలు జరిగిందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం గిరిజనుల ఆరాధ్యుడు రామారావు మహారాజ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రామారావు మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భోగ్‌బండార్‌లో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ సీఎంగా ఉండగా గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తూతూమంత్రంగా పంపిణీ చేసి గిరిజనులను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. నాయకులు శేఖర్‌గౌడ్, చెలిమెల నర్సయ్య, ఆర్మూర్ బాలరాజ్, మహేందర్, కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి నిజామాబాద్‌లోని తన స్వగృహంలో పార్టీ కండువాలు కప్పి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు చిన్నారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వసంతరావు, వినోద్ ఉన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం, మిట్టాపల్లి గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జాతీయస్థాయి పోటీలకు తరలిన క్రీడాకారులు



డిచ్‌పల్లి: పంజాబ్ రాష్ట్రంలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో వచ్చే నెల 1నుంచి 6 వరకు జరగనున్న జాతీయస్థాయి బేస్‌బాల్ ఎంఎల్‌బి ఛాంపియన్ పోటీలకు మండలంలోని మిట్టాపల్లి హైస్కూల్ విద్యార్థులు కిషోర్, శ్రీకాంత్‌లు సోమవారం బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా హెచ్ఎం సుశీల్ కుమార్ క్రీడాకారులను అభినందించారు. సర్పంచ్ తేలు గణేష్, కంచెట్టి గంగాధర్, ఓడ్డెం నర్సయ్య, మహేష్, మాసిపెద్ది శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెలకు పీపీఆర్ టీకాలు



సిరికొండ: మండలంలోని కొండూర్, పీసరగుట్టతండాలో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు పీపీఆర్ టీకాలను మండల పశు వైద్యాధికారి బాబురావు, సిబ్బంది వేశారు. పశువైద్య సహాయకులు శ్రీనివాస్, సతీష్, మమత, మౌనిక, గొల్ల కుర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బీఎల్ఎఫ్‌తోనే బహుజనులకు న్యాయం

బోధన్/బోధన్‌టౌన్: బహుజన లెఫ్ట్ ఫ్రంట్‌తో బహుజనులకు న్యాయం జరుగుతుందని బీఎల్ఎఫ్ బోధన్ అభ్యర్థి ఎండీ మోసిన్ అన్నారు. పట్టణంలో సోమవారం ఆయన ఎంసీపీఐ(యూ), బీఎల్ఎఫ్ నాయకులతో కలిసి ప్రచా రం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఐక్యతతో పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. బహుజనుల రాజ్యాధికారమే బీఎల్ఎఫ్ లక్ష్యమన్నారు. నాయకులు తోట సంగీత, గంగాధర్, మహిళలు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు డివిజన్లలో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు బీఆర్‌ఎస్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాను గెలిపించాలని కోరారు.

మైనారిటీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ కృషి

నిజామాబాద్‌నాగారం: మైనారిటీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని మతాల వారు అన్ని కులాల వారు సంతోషంగా ఉన్నారని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని అహ్మద్‌పుర కాలనీలో సోమవారం 55, 56 డివిజన్ల మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగర అభివృద్ధిలో ప్రాంత బేధం లేకుండా ప్రతి కాలనీని అభివృద్ధి చేశామన్నారు. మరింత అభివృద్ధి జరగాలన్న, సంక్షేమం కొనసాగాలన్నా కారు గుర్తుకి ఓటు వేసి, తనను గెలిపించాలని కోరారు. మేయర్ నీతూ కిరణ్, బీఆర్‌ఎస్ నాయకులు మీర్ మాజాజ్ అలీ, ఇమ్రాన్ షెహజాద్, బబ్లూఖాన్, హఫీజ్ ఖాజా, అబ్దుల్ కుద్దుస్, అక్బర్ హుస్సేన్, ఫయాజ్, భారీ, రఫీ,మతీన్, అమర్ పాల్గొన్నారు.



మైనారిటీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

బీఆర్‌ఎస్‌లో చేరిక

నగరంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. మేయర్ నీతూకిరణ్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సిర్ప రాజు, సూదం రవిచందర్, పల్లికొండ అన్నయ్య, మల్కాయి మహేందర్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

వాహనాల తనిఖీ



ధర్పల్లి: మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ లక్ష్మణ్ వాహనాల తనిఖీ చేపట్టారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రధాన రహదారులపై కార్లు, ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు.

అంబేడ్కర్ అవార్డు ప్రదానం



నిజామాబాద్‌నాగారం: జిల్లాకు చెందిన దళిత సంఘర్షణ సమితి అర్బన్ అధ్యక్షుడు నాగరాజుకు డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ నేషనల్ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లో ఈనెల 29న బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఆయనకు అవార్డును ప్రదానం చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	76,800
22 క్యారెట్స్	57,535		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	75	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భగవంత్ కేసరి(తెలుగు)-1.30,4.30, 7.30,10.30
స్క్రీన్-2	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-10.20 4.30 లియో(తెలుగు)-1.25,7.30,10.35
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.25 7.30,10.30 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	తేజస్(హిందీ)-12.45 లియో(తెలుగు)-3.25,10.15 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-6.50
స్క్రీన్-2	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-1.35 తేజస్(హిందీ)-4.40,7.20,10.00
స్క్రీన్-3	లింగోచ్చా(తెలుగు)-12.40 భగవంత్ కేసరి(తెలుగు)-3.40 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-7.05 దీమహి(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఒక్కడే-1(తెలుగు)-1.15 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.55 ఓట్(తెలుగు)-7.20 భగవంత్ కేసరి(తెలుగు)-10.20
దేవి	టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	లియో(తెలుగు)

అవినీతి నేతలను సాగనంపాలి

నవీపేట/రెంజల్: అవినీతి నాయకులను ఓటుతో సాగనంపాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్‌రెడ్డి సూచించారు. నవీపేట, రెంజల్ మండలాల్లోని పలు గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణలో పదేళ్ల అధికారాన్ని చేపట్టిన బీఆర్‌ఎస్‌పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు గ్రామాలలో విశేష స్పందన లభిస్తుందన్నారు. తాడ్‌బిలోలి విండో మాజీ చైర్మన్ హన్మంత్‌రావ్‌తోపాటు మరో 30 మంది బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు చెందిన మహిళలు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు సుధాకర్‌రావ్, శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, గోపాల్, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట గ్రామంలో బీఆర్‌ఎస్ నుంచి తాళ్ల విజయకుమార్ గౌడ్ అతని అనుచరులు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు . సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. జానకంపేటలో రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన బాధితులకు స్థలాలు ఇప్పిస్తామని ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ హామీ ఇచ్చి, విస్మరించారన్నారు. పులి శ్రీనివాస్, వరదగౌడ్, కిషోర్, జహీర్ అహ్మద్, చిన్నయ్య, బాల్‌లింగం, సత్యనారాయణ, కిషన్‌గౌడ్ ఉన్నారు.



ఫకీరాబాద్‌లో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

ఇసుక టిప్పర్ల పట్టివేత

ఖలీల్‌వాడి: నగరంలోని జన్నెపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రెండు ఇసుక టిప్పర్లను పట్టుకొన్నట్లు ఎస్సై రవీందర్ సోమవారం తెలిపారు. అనంతరం రెండు టిప్పర్‌లను నిజామాబాద్ రూరల్ తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

మౌలిక సమస్యలను మేనిఫెస్టోలో పొందుపర్చాలి

ఆర్మూర్‌టౌన్: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తు న్న రాజకీయ పార్టీలు ప్రజా మౌలిక సమస్యలను మేనిఫెస్టో పొందుపర్చాలని న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికలు, ప్రజా సమస్యలు అనే అంశంపై సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మిగులు భూములు పేదలకు పెంచాలని, ఉద్యోగ భర్తీలు చేసి ఉపాధి భద్రత కాపాడాలని, విద్య వైద్యరంగ సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. నాయకులు సూర్య శివాజీ, ఖాజా మైనోద్దీన్, సురేష్ బాబు, ప్రిన్స్, వెంకటేష్ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ కుటుంబ సమేతంగా లింగానికి అభిషేకం చేశారు. అ లాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహించారు.